విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, మే 2023

తాగు,సాగునీరు అందించడంలో అధికార పాలకులు విఫలం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని మండ్లెం గ్రామంలో గత 40సంవత్సరాల నుండి రైతులు ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న, నందికొట్కూరు నియోజక వర్గంలో అధికార ప్రతిపక్షంలో ఉండి శ్రీశైలం జలాలను అందించకుండా రైతాంగాన్ని, ప్రజలను సాగునీటి అవసరాలు తీర్చకుండా మోసం చేస్తున్న ఎమ్మెల్యేలు అభివృద్ధికి దూరంగా మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నా రని తక్షణమే ఈ ప్రాంత రైతులకు ప్రత్యేక లిఫ్ట్ ఏర్పాటు చేసి కృష్ణ జలాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం రమేష్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండ్లెం గ్రామంలో రైతులతో ఆందోళన నిర్వహించిన పక్షంలో యువ గళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జలదీక్ష కార్యక్రమాన్ని సందర్శించి రైతులను పరామర్శించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గ్రామస్తులు ఆయనకు అందించారు. ఆయనకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికై ఈ ప్రాంత రైతులు అనేక త్యాగాలు చేశారని అలాంటి వారికి కనీసం త్రాగడానికి సాగునీటి అవసరాలకు గాని తీర్చడంలో అధికార పాల కులు విఫలం చెందరని వారు విమర్శించారు. అదేవిధంగా 98 జిఓ బాధితులకు అన్యాయం జరుగుతుందని వారన్నారు. తంగడంచ ఫారం 1600ఎకరాల్లో ఎలాంటి అభివృద్ధి చేయ కుండా ఆ భూములను బీడు భూములుగా మార్చారని వారు అన్నారు. అనేక సమస్యల ఉన్న పాలకులు పరిపాలన తప్ప ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోవడం లేదని వారు అన్నారు. రాయలసీమ,తెలంగాణ,ఆంధ్ర ప్రాంతాలకు సాగునీరు అందించే ఈ ప్రాంతాన్ని అన్యాయ నికి గురి చేయడం తగదన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం లో ఏ ఒక్క ఎకరాకు కూడా కృష్ణాజిల్లాలు అందే పరిస్థితి లేదని కృష్ణా ప్రాజెక్టు కై సర్వసం త్యాగం చేసిన ఈ ప్రాంతంలో రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని వారన్నారు. పాలక ప్రభుత్వాలకు చిత్త శుద్ధి ఉంటే ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఓట్ల కోసం హామీలు ఇస్తున్నారు తప్ప ఈ ప్రాంత అభివృద్ధిని ఎవరు ఆశించ˘డం లేదని వారు అన్నారు. ఎన్నికల్లో స్వార్థం కోసం ఉపయోగి స్తున్నారుతప్ప ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడడం లేదన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు నందికొట్కూరు నియోజకవర్గాన్ని ప్రచారానికి తప్ప అభివృద్ధికి ఉపయోగించడం లేదన్నారు. కడప, కర్నూలు, చిత్తూరు ఇలాంటి ప్రాంతాలకు నీరు వెళ్తున్నాయి తప్ప ఈ ప్రాంతాలకు కనీసం తాగడానికి సాగునీరుకు లేదని పరిస్థితి ఉందన్నారు. తక్షణమే తంగడంచ, భాస్కరపురం గ్రామాల రైతాంగానికి సాగు నీరు అందిరించాలని డిమాండ్ చేశారు. గత 16రోజులుగా జలదీక్ష చేస్తున్న ఎవరు పట్టించు కోవడంలేదని ఈ దీక్ష పై ఆప్యాయత లేదని సమస్య పరిష్కారమైనంతవరకు పోరాటం చేస్తామని వారన్నారు. ఇప్పటికే అన్ని విధాలుగా అభివృద్ధిలో సాగునీటి సాధనలో నందికొట్కూరు నియోజవర్గ పాలకులు విఫలం చెంద వారన్నారు. నందికొట్కూర్‌లో ఎన్నికైన ఎమ్మెల్యేలు ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి ఎందుకు కేటాయించలేదని తక్షణమే ఈ ప్రాంత సాగునీటి అవసరాలపై ప్రత్యేక ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి అన్ని మండలాల కు సాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకో వాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు నారా లోకేష్ కు తెలిపారు. పాలక ప్రభుత్వాలు ఓట్ల ద్వారా వచ్చి మోసం చేస్తున్నారు. ఈ ప్రాంత అభివృద్ధిపై మాటలు కాకుండా చేతలతో చూపించాలని లేని పక్షంలో ప్రత్యేక పోరాటానికి సీపీఐ రైతు సంఘం సిద్ధమవుతుందని వారు హెచ్చరించారు. నాయకులు సురేషు, శివప్రసాద్, అరుణ్, ప్రసాద్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

కేరళ సినిమాను ఏపిలో బ్యాన్ చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : కేరళ స్టోరీ సినిమాను ఎపిలో బ్యాన్ చేయాలని ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు బాబాఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదిక, నంద్యాల, ఆధ్వర్యంలో స్థానిక ఆవాజ్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు, ఈ సమావేశానికి మేధావులు, ప్రజాసంఘాలు లౌకిక, ప్రజాస్వామ్యవాదులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జమతే ఇస్లామి అధ్యక్షులు అబ్దుల్ సమద్, ఆవాజ్ జిల్లా ప్రెసిడెంట్ ఎస్. మస్తాన్వలి, ఆవాజ్ నంద్యాల ప్రెసిడెంట్ బాబుల్లా, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు బాబాఫక్రుద్దీన్, హుస్సేన్ భాయ్ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా ఈ మధ్య కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ముస్లింలకు నాలుగు పర్సెంట్ రిజర్వేషన్ తీసివేయిస్తామ నడం, ఢిల్లీలో మహిళా రెజ్లర్ల మీద జరిగిన లైంగిక దాడికి నిరసనగా వారు చేస్తున్న ధర్నాకు కేంద్రం, ప్రధాని ఎటు వంటి స్పందన చూపకపోవడం, లైంగిక దాడికి పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ను అరెస్ట్ చేయకపోవడం, కేరళ స్టోరీ పేరుతో అవాస్తవాలను సినిమా ద్వారా జనాల్లోకి తీసుకొని పోయి మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేయడం, గుజరాత్లో 41వేలమంది అమ్మాయిలు హ్యూమన్ ట్రాఫికింగ్‌కు గురై కనపడకుండాపోయినా ఎటువంటి చర్యలు తీసికొకపోవడం, ఉమ్మడి పౌరస్మృతిని దేశ ప్రజలపై రుద్దాలనుకోవడం, టిప్పు సుల్తాన్ చరిత్రను వక్రీకరించడం, ఎన్సిఈఆర్టీ ఆధ్వర్యంలో సిలబస్‌ల నుండి మొగల్ పరిపాలన అంశాలను తొలగించ డం, ఇవన్నీ ప్రజాస్వామ్యాన్ని లౌకిక వాదాన్ని అపహాస్యం చేస్తున్నాయని, కాబట్టి ఇటువంటి అంశాలను ఖండిస్తూ ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదిక ఒక రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు నిర్వహించ˘బోతున్నట్లు వారు తెలిపారు. కేరళ స్టోరీ సినిమాను ఆంధ్రప్రదేశ్ లో బ్యాన్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన చేయించుకోండి

విశాలాంధ్ర - పగిడ్యాల : ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. గురువారం మండల పరిధిలోని కొత్త ముచ్చుమరి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఆయన కూలీలతో మాట్లాడుతూ 18సంవత్సరముల నుండి 70సంవత్సరముల వయసు గల వారందరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద 20 రూపాయలు బీమా చెల్లించి బీమా చేసుకోవాలని తెలిపారు. ఈ బీమా ద్వారా ప్రమాదవశాత్తు మనిషి మరణిస్తే 2లక్షల రూపాయలు, అంగ వైకల్యం ఏర్పడితే లక్ష రూపాయలు బీమా వర్తిస్తుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులకు రానివారిని మస్టర్‌లో అటెండెన్స్ వేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఏపీఓ,టిఏ,ఎఫ్ఏ, పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలో గవర్నమెంట్ హైస్కూల్ నందు 14వ వార్డుకు చెందిన కందుల సుబ్బ రాయుడు కూతురు కందుల తులసి పదిలో 557/600 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిన తులసిని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శాలువా కప్పి అభి నందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మున్ముందు ఉన్నత మార్కులు సాధించి మన పట్టణానికి, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలియజేసి ఆశీర్వదించారు. పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ ఆసియా, ఎంపీపీ తిరుపాలమ్మ, జెడ్పిటిసి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, వార్డు నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తోటల పెంపకం పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీడి అన్వర్ ఆ బేగం ఉపాధి సిబ్బందితో గురువారం పండ్ల తోటల పెంపకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీడి అన్వర బేగం మాట్లాడుతూ జూపా దుబంగ్లా మండలంకి 2023- 24 ఆర్థిక సంవత్సరానికి మండలంలోని 100 ఎకరాలకు పండ్ల తోటల పెంపకంపై టార్గెట్ ఇవ్వడం జరిగిందని ఆమె తెలి పారు. రైతులకు పండ్ల తోటల పెంపకంపై వారికి అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆమె తెలిపారు. ఏపీవో గౌరీ భాయ్, జలకల అధికారి స్వాములు, రవి, వీరన్న, టి ఏ లు ఇజ్రాయిల్, శివ పార్వతి, సబిత రాణి, పాల్గొన్నారు.

కారు బోల్తా...ఇద్దరు మహిళలకు గాయాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని మద్దూరు మెట్ట సమీపంలో జాతీయ రహదారిపై అదుపు తప్పి కారు బోల్తా పడిన ఘటనలో కడప జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. అంబులెన్సు, ఆసుపత్రి సిబ్బంది తెలిపిన వివరాలు మేరకు కడపకు చెందిన సుజాత, అనురాధలు ఏపీ 040 0036 నంబరు గల కారులో కర్నూలులోని బంధువుల వివాహానికి వెళ్లారు. అక్కడ వివాహం పూర్తయ్యాక తిరిగి వస్తుండగా మద్దూరు సమీపానికి చేరుకోగాని ప్రమాదవశాత్తు కారు కల్వర్టులోకి బోల్తాకొట్టింది. కారులోని సుజాత, అనురాధ తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవింగ్లో ఉన్న వ్యక్తి స్వల్పంగా 'గాయపడ్డాడు. గాయపడిన మహిళలను టోల్ ప్లాజా అంబులెన్సులో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు.

విత్తన దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కోయిలకుంట్ల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కృష్ణమోహన్ రెడ్డి ఆళ్లగడ్డ పట్టణంలోని విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీ ఇంటర్నల్ స్క్వాడ్ లో భాగంగా చేయడం జరిగింది. ప్రతి డీలరు అదీకృత విత్తన కంపెనీల విత్తనాలే అమ్మాలని,సరైన రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి రైతుకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని, రైతు అడిగిన విత్తనాలను మాత్రమే ఇవ్వాలని డీలర్లకు సూచించారు. ఈ నిబంధనలు పాటించనిచో విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విష్ణు ప్రియ సీడ్స్, తిరుమల సీడ్స్, విజయలక్ష్మి సీడ్స్, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సీడ్స్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఆళ్లగడ్డ వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, ఏఈఓ హుస్సేన్ భాష పాల్గొన్నారు.

బైక్ ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె పట్టణ శివారులోని తాడిపత్రి రహదారుల గల సాయిబాబా గుడి వద్ద బుధవారం రాత్రి 8గంటల సమయం లో బైకును గుర్తుతెలియని ట్రాక్టర్ ఢీకొనడంతో ఒకరు మృతి ఇద్దరి గాయాలు కావడం జరిగింది. వివరాల మేరకు అవుకు మండలం లింగం బోడు గ్రామానికి చెందిన మల్లికార్జున్ (20) ఇద్దరు బైక్ పైన బనగానపల్లె పట్టణం నుండి సొంత గ్రామానికి బయలుదేరగా గుర్తుతెలియని ట్రాక్టర్ వేగంగా ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ మల్లికార్జున మృతి చెందాడు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి శవానికి పంచనామ చేయవలసిందిగా డాక్టర్‌ను ఆదేశించారు.

రాష్ట్రానికి బీజేపీ ఒక శని గ్రహంలా, వైసీపీ, టీడీపీలు రాహుకేతువులుగా దాపురించాయి

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రానికి బీజేపీ ఒక శని గ్రహంలా, వైకాపా, టీడీపీలు రాహు కేతువులుగా దాపురించాయని,అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ సర్రెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు లక్ష్మీ నరసింహయాదవ్ అన్నారు. కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు జ.లక్ష్మి నరసింహయాదవ్ అధ్యక్షతన మీడియా సమావేశంలో డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం, మోసం చేసిందన్నారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టిందని, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ కు స్వస్తి పలికిందని, దుగరాజపట్నం ఓడరేవు ఊసే లేదని, రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీకి తిలోదకాలు ఇచ్చిందని, పోలవరం ప్రశ్నార్థకమైందని, విశాఖ రైల్వే జోన్ ప్రస్తావనే లేదని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను అమ్మకానికి పెడుతోందని ఆరోపించారు. ప్రజలకు అచ్చేదిన్ బదులు చచ్చేదిన్ లు దాపురించాయని, సబ్ కా వికాస్ బదులు సబ్ కా వినాష్ జరుగుతోందన్నారు. సమావేశంలో నంద్యాల అధ్యక్షులు చింతలయ్య, నంద్యాల పార్లమెంట్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు, పీసీసీ మెంబర్ వతన్ హబీబ్ ఖాన్, మంత్రాలయం ఇంచార్జ్, పీసీసీ మెంబర్ బాబురావు, ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త, పీసీసీ మెంబెర్ గంధం మల్లేశ్వర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఆయా గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో ఎంపీడీవో సుబ్బరాజు గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జగనన్నకు చెబుదాం, బయోమెట్రిక్ అటెండెన్స్, హౌసింగ్ కార్యక్రమాలు, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై తక్షణం స్పందించుట, ఎస్ డి జి సర్వే, వైఎస్ఆర్ బీమా పథకం తదితర అంశాలపై సమీక్షించారు. సమీక్ష సమావేశంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు ఇజ్రాయిల్, ఈశ్వర్ నాయక్, హుస్సేన్ వలి, కామేశ్వరి,మమత పాల్గొన్నారు.

జీలుగ విత్తనాలు మంజూరు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : పచ్చి రొట్ట ఎరువులుగా ఉపయోగపడే జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందజేస్తూ ఉందని మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర కుమార్ గురువారం తెలిపారు. మండలానికి 50 క్వింటాళ్లు జీలుగ, 6 క్వింటాళ్లు పిల్ల పెసర మంజూరైనట్లు పేర్కొన్నారు. ఐదు ఎకరాలలోపు ఉన్న సన్న, చిన్న కారు రైతులకు 10 కేజీలు జీలగ విత్తనాలు ధర రూ.790లు కాగా సబ్సిడీతో రూ. 395లకు అందించడం జరుగుతుందన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లో పట్టాదారు పాసు బుక్కు ఆధార్ జిరాక్స్ లతో సంప్రదించాలన్నారు.

క్రీడల్లో గెలుపుఓటములు సహజం

విశాలాంధ్ర - చాగలమర్రి : క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని,క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో మెలగాలని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు.చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 4వ ఆంధ్రప్రదేశ్ జూనియర్స్ టెన్నిస్ క్రికెట్ చాంపియన్ షిప్ పోటీలను ఆయన గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జాతీయ జెండా,నంద్యాల జిల్లా టెన్నిస్ క్రికెట్ అసోషియేషన్ జెండాలను ఆవిష్కరించి క్రీడాకారులచే గౌరవ వందనాన్ని స్వీకరించి పోటీలను ప్రారంబించారు.అనంతరం రాష్ట్ర టెన్నిస్ క్రికెట్ అసోషియేషన్ కార్యదర్శి రేవంత్, సిఈఓ రాజు,నంద్యాల జిల్లా టెన్నిస్ క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షుడు షబ్బీర్ (చక్రం బీడి)లు మాట్లాడుతూ ఈ పోటీలలో రాష్ట్రంలోని 15 జిల్లాల జట్లు పాల్గొంటున్నాయన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు ట్రోపితో పాటు,ప్రశంసా పత్రాలను,మెడల్స్‌ను అందజేస్తామన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన జట్ల నుంచి 16 మంది క్రీడాకారులను ఎంపిక చేసి?జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టును ప్రకటిస్తామన్నారు. ఈ పోటీలకు జాతీయ ఏ గ్రేడ్ విభాగానికి చెందిన జగన్నాధరావు అంపైర్‌గా వ్యవహరిస్తారన్నారు.క్రీడాకారులక బైరవగుండాల ఆలయ నిర్వహకులు, కాశినాయన శిష్యుడు మునయ్య స్వామీ బోజన వసతి ఏర్పాటు చేసారు. వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబులాల్,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,వైస్ ఎంపిపి రఫి,హెచ్‌ఎం కోటయ్య,తెలుగుగంగ జేఈ సలీం,విద్యా కమిటీ చైర్మన్ అబ్దుల్లా, నంద్యాల జిల్లా టెన్నిస్ క్రికెట్ అసోషియేషన్ కార్యదర్శి కడ్డీ మహబూబ్ బాషా, దాతలు శ్రీకాంత్,ఇంతియాజ్, శ్రీను,ఇర్షాద్,పిఈటిలు దాదాపీర్,షేక్షావలి,ప్రసాద్, జానీ,జహంగీర్, పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రారంభిం చారు.ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం ద్వారా రైతుల పక్షనా నిలబడిన ఏకైక ప్రభు త్వం మన వైయస్సార్ ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి రైతుల అందరికీ ఎన్నో ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేసి వారికి వ్యవసాయం ద్వారా రాబడి పెరగడానికి రైతు భరోసా కేంద్రం ద్వారా సబ్సిడీలు అందించడం జరుగుతుందని అన్నారు. మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ద్వారా రైతులందరూ నష్టపోకు ండా ప్రభుత్వం ఈ కేంద్రం ఏర్పాటు చేసిందని తెలియజేశారు. సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ చేసిన ద్వారా వేల ఎకరాలు మూడు పంటలు తీస్తున్నారని రైతులు అదేవిధంగా పండిన పంటకు మంచి మద్దతు ధర కూడా మన ప్రభుత్వం ద్వారా అందుతుందని తెలియజేశారు.అధ్యక్షులు కొండలరావు, మున్సిపల్ చైర్మన్, ఎంపీపీ, జడ్పిటిసి సభ్యులు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, వార్డు గ్రామ నాయకులు కార్యకర్తలు, రైతులు, వ్యవసాయ అధికారులు, రైతు భరోసా సిబ్బంది, పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : స్థానిక మార్కెట్ యార్డులో ఏపీ మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు గంగుల నాని గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్న పంటకు మద్దతు ధర క్వింటాకు 1962రూపాయలు నిర్ణయించడం జరిగింద న్నారు. మొక్కజొన్న సాగుచేసిన రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించ ˌకోవాలన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైస్ చైర్మన్ నరహరి, ఏడిఏ రామ్మోహన్ రెడ్డి, మార్క్ఫెడ్ అధికారులు, మార్క్ఫెడ్ సిబ్బంది ప్రవీణ్, మార్కెట్ యార్డ్ కార్యదర్శి నారాయణస్వామి, టెక్నికల్ అనలిస్టు నాగేంద్రప్రసాద్, వైకాపా నాయకులు నరసింహారెడ్డి, తదితర రైతు సోదరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని గుండంపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి గురు వారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అనారోగ్య కారణాల రిత్యా హైదరాబాద్, కర్నూలు నగరాల్లో వైద్య చికిత్సలు చేయించుకున్నప్పటికీ కోలుకోలేక తుది శ్వాస వదిలారని తెలియజేశారు. సదాశివారెడ్డి గంగుల కుటుంబా నికి ముఖ్య అనుచరునిగా ముఖ్య నాయకునిగా ఉంటూ గుండంపాడు గ్రామ సమీప పల్లెల్లో మంచి పేరు సంపాదించారని ఆయన లేని లోటు తీర్చలేనిదని పలువురు ప్రముఖులు కొనియాడారు. మాజీ సర్పంచ్ సదాశివారెడ్డి భౌతిక కాయం పై పలువురు నాయకులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, పూల మారలు వేసి నివాళులు అర్పించారు.

నేటి నుండి గంగ జాతర

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలోని ఆర్.పాంపల్లె గ్రామంలో గ్రామ దేవత గంగమ్మ జాతర శుక్రవారం ప్రారంభమై ఆదివారం వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తులు ఐకమత్యంతో రూ. 50 లక్షలు విరాళాలు సేకరించి గంగమ్మ ఆలయాన్ని నూతనంగా నిర్మించుకున్నారు. 41 రోజుల వేడుకల్లో భాగంగా ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో అమ్మవారి జాతర నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు 8 గంటలకు గ్రామ దేవతలకు పూజలు, 4 గంటలకు బొల్లావు వంటి కొమ్ము గ్రామ ప్రవేశం, 13న ఉదయం సిద్ధి, భక్తి యాగం, 9 గంటలకు పుట్ట బంగారు తెచ్చుట, సాయంత్రం 4 గంటలకు షమీ వృక్ష యాగం, రాత్రి 10 గంటలకు గంగా కాటమరాజు కథ వినిపించడం, 14 ఉదయం ఐదు గంటలకు పాలేటి యాగం, 6 గంటలకు అమ్మవారికి బోనాలు సమర్పించుట, 6 గంటలకు బండారు ఇచ్చుట, అమ్మవారికి పెద్ద సంఖ్యలో మంగళ వాయిద్యాలతో తరలివెళ్లి బోనాలు పొంగుబాలు నైవేద్యంతోభక్తులు మొక్కులు చెల్లించుకుంటారు.

కళాకారుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నంద్యాల : ఆది అరుంధతి తప్పెట కళాకారుల సంఘం ఆధ్వర్యంలో అకాల మరణం చెందిన తప్పెట కళాకారుని కుటుంబసభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు సంఘం నాయకులు బాలసుబ్బయ్య, గోపాల్, చౌడయ్య, జోసెఫ్ లు తెలిపారు. తప్పెట కళాకారుడు బోయలకుంట్ల బడితల మధు ఈనెల 5న అనారోగ్యంతో మరణించడం బాధాకరణమని,వారి అబ్బాయి మనికి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 5000 రూపాయలు అందజేశారు.

నేడు రాహు కేతు మండపం ప్రారంభం

విశాలాంధ్ర - మహానంది : మహానంది పుణ్యక్షేత్రంలో నూతనంగా నిర్మించిన రాహు కేతువు మండపంను నేడు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రారంభిస్తున్నట్లు ఆలయ ఈఓ చంద్రశేఖర్ రెడ్డి,చైర్మన్ కొమ్మ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. మాట్లాడుతూ శుక్రవారం దాతల సహకారంతో నిర్మించిన రాహు కేతు మండపంను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. దేవస్థానం గో సంరక్షణ శాల నుంచి అర్హులైన గిరిజన చెంచు రైతులకు కోడేలు మరియు ఆవులను అందజేస్తారన్నారు. శివానుగ్రహంతో అవతరించిన రాహు కేతువుల పూజను సర్పలింగ స్వరూపంగా పాముకు విశేష ప్రాధాన్యత కలిగిన ఆదిపుణ్యక్షత్రమైన పుట్టాకారంలో పుట్టలతో నిండినటువంటి వల్మీక సర్ప క్షేత్రంగా భువిలో వెలసిన మహానందిలో ఆచరించడం వలన దోషముల బలం తగ్గి శివానుగ్రహంతో సర్వత్ర శుభాలు కలుగుతాయన్నారు. భక్తులకు వెండి నాగపడిగెతో పాటు పూజా సామాగ్రి దేవస్థానం వారే ఇచ్చి సామాన్య భక్తులకు సైతం అందుబాటులో ఉండేవిధంగా తక్కువ సేవా రుసుము నిర్మయించడమైనదనీ తెలిపారు.కావున భక్తులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : యువగలం పాదయాత్ర సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ గురువారం నందికొట్కూరు పట్టణం నుండి మండ్లెం గ్రామానికి పోయే పాదయాత్ర సందర్భంగా నంద్యాల జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు రఘురామమూర్తి ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు వీరేంద్ర కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి కృషి చేయాలని వారు ఆయనకు విజ్ఞప్తి చేశారు.రఘురామమూర్తి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారనారు. 2019నుండి భవన నిర్మాణ కార్మికులు 32వేల మంది కార్మికులు పరిహారం కోసం దరఖాస్తు చేస్తున్నప్పటికీ ఇంతవరకు ఏ ఒక్క పరిహారాన్ని అందజేయకపోవడం దారుణమనారు. 50 సంవత్సరాల వయసు గల భవన నిర్మాణ కార్మికులకు నెలకు సామాజిక పెన్షన్ 6000మంజూరు చేయాలనారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాల నీ ముఖ్యంగా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

వాలీబాల్ ప్లేయర్స్‌కు ఉచితంగా క్రీడా దుస్తులు

విశాలాంధ్ర - బనగానపల్లె : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుందని బనగానపల్లి పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణానికి చెందిన వాలీబాల్ ప్లేయర్స్ కు రూ. 10 వేలు విలువ చేసే క్రీడా దుస్తులను ఉచితంగా బీసీ రాజారెడ్డి అందజేశారు. స్థానిక కార్యాలయంలో బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ స్నేహభావంతో ఉండాలన్నారు. ప్రతిరోజు యోగ, వ్యాయామం అలవాటు చేసుకోవడం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నుసి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

వంద కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గం దొర్నిపాడు మండలంలోని రామచంద్రపురం గ్రామంలో వైకాపా కోటకు బీటలు వారాయి. వైకాపాకు చెందిన వంద కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఎంపిటిసి వంక రాధతో పాటుమూల్పూరి దయానందరావు, హరిబాబు, అంజయ్య, శ్రీనివాసరావు,సాయి గోపాల్‌రావు గోపి,సాంబశివరావు, ఆదినారాయణ, సాయిబాబా, రమేష్‌తో పాటు మరికొన్ని కుటుంబాలు వైసీపిను వీడి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవరామ్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ రాష్ట్రంలో నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర మొదలైనప్పటి నుంచి వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ఒక్కసారి వైకాపాకు అవకాశం ఇస్తామని ప్రజలందరూ గత ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టారనీ, కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిపాలన చూసి ప్రజలందరికీ విసుగు పుట్టిందన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడైనా రైతులకు సాగునీరు అందలేదంటే వారి కోసం కాలువల పైన తిరిగి రైతులకు నీరు అందించామన్నారు. రైతులకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇప్పించడానికి ఈ ప్రభుత్వానికి చేతకాలేదనీ, చివరకు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా కల్పించడానికి ప్రభుత్వానికి చేతకాలేదని విమర్శించారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగ అవకాశాలు లేక యువత చదువుకుని ఉద్యోగం లేక పక్క రాష్ట్రాలకు వెళ్లి కూలి పనులు చేసుకునే పరిస్థితికి వచ్చిందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఈ ప్రభుత్వం ఘోరంగ విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఇప్పుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే అభివృద్ధి మాట మరిచి,డబ్బు రాజకీయాలకు పాల్పడుతున్నాడని విమర్శించారు.

ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం నందు ఇమామ్లకు శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చేతుల మీదుగా 16 మందికి ఇంటి స్థలాల పట్టాల పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ మన నియోజకవర్గంలో మైనారిటీలకు అత్యధిక నిధులు కేటాయించిన ప్రభుత్వం వైయస్ఆర్ ప్రభుత్వమని అంతేకాకుండా మైనార్టీ కాలనీలో ఎలాంటి ఇబ్బంది లేకుండా కరెంటు, నీరు, రోడ్లు, డ్రైనేజీ పూర్తిస్థాయి వసతులు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. పట్టణం నందు ఉండే షాదికానకు నా సొంత నిధులతో తొందర్లో పూర్తి చేస్తానని మైనార్టీ సభ్యులందరికీ భరోసా కల్పించడం జరిగింది.ఇంకా ఎవరికైనా ఏమైనా స్థలాలు రానివారికి తొందరలోనే భూమి కొనుగోలు చేసి అందరికీ పూర్తి స్థాయిలో ఇళ్ల పట్టాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మండల ఎంపీపీ, జెడ్పిటిసి సభ్యులు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ పార్టీ నాయకులు వార్డు గ్రామ నాయకులు, మున్సిపల్ అధికారులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, మే 2023

సెలవుల్లోనూ విధులు కేటాయించడం సరికాదు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : పాఠశాలల సెలవు రోజుల్లో ఉపాధ్యాయులకు విధులు నిర్వహించడం సరైన ధోరణి కాదని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ నరసింహులు అన్నారు. గురువారం ఎస్టీయూ డివిజన్ స్థాయి సమావేశం సీనియర్ నాయకులు మహాదేవ అధ్యక్షతన ఎస్టీయూ భవన్ లో జరిగింది. ఒకేషన్ ఎంప్లాయిస్‌గా ఉన్న ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో నాడు నేడు పాఠశాల విధులు, రీడింగ్ నిర్వహణ, శిక్షణ తరగతులు, పదవ తరగతి విద్యార్థులకు క్లాసులు, పలు విధాలుగా ఉపాధ్యాయులను సెలవు దినాల్లో కూడా విధులు నిర్వహిస్తూ ఒత్తిడికి గురవుతున్నారని ఆగ్రహించారు. విధులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు ప్రభుత్వం ద్వారా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. వెకేషన్ ఉద్యోగులు వేసవి సెలవుల్లో సదరు పనిచేసిన రోజులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం తక్షణమే చొరవ చూపి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్టీయూ ఉపాధ్యాయులు నాగప్రసాద్, సుంకన్న, రామాంజి, ఆంజనేయ,రాజా నాయక్, రామమోహన్ రెడ్డి, మారయ్య, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో వీఆర్వోలు నిర్లక్ష్యం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండలంలో రైతుల సమస్యలు పరిష్కరించడంలో వీఆర్వోలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, కమిటీ సభ్యులు రాజు, ఏఐకెఎస్ తాలూకా కార్యదర్శి ఆంజనేయ ఆరోపించారు. గురువారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వీఆర్వోలు రైతులు సమస్యలను పరిష్కరించకుండ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. తమకు కేటాయించిన గ్రామాలకు వెళ్లకుండ కార్యాలయంలోనే గడుపుతున్నారన్నారు. భూ రీసర్వేలో సరిహద్దులలో నెంబర్ రాళ్లు ఒకరి పొలంలో వేస్తే మరొకరి పొలంలో వెయ్యడం లేదన్నారు. భూ రీసర్వే సక్రమంగా జరగలేదని, అన్నీ అవకతవకలే ఉన్నాయన్నారు. దీంతో రైతులు పనుల కోసం వీఆర్వోల చుట్టూ తిరిగుతున్నా రని, ఇది అదను చూసుకొని వీఆర్వోలు రైతుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్పందించి లంచాలకు పాల్పడుతున్న వీఆర్వోలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తాహశీల్దార్ కార్యాలయంపై విచారణ చేసి తహశీల్దార్, వీఆర్వోలను సక్రమంగా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరాముడు, తిక్కన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తప్పరిసరిగా ఫిర్యాదులను పరిశీలించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జగనన్నకు చెబుదాం వెబ్సైట్‌ను ప్రతి రోజు ఓపెన్ చేసి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన నోడల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి ప్రాజెక్ట్ మానిటరింగ్ వ్యవస్థ పై అన్ని శాఖల నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఈ నెల 9వ తేది ప్రారంభించడం జరిగిందన్నారు. ఫిర్యాదులు ఎక్కువ శాతం వచ్చే అవ కాశం ఉన్నందున సిఎం కార్యాలయంలో సుమారు 800మంది ఆపరేట ర్లు నియమించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో కూడా ఎక్కువ శాతం ఫిర్యాదులు వస్తాయని అందుకుగాను అన్ని శాఖల నుండి నోడల్ అధి కారులను నియమించడంతో పాటు ఆపరేటర్లను కూడా నియమిస్తామని అందుకు సంబంధించిన ప్రొసిడింగ్స్ కూడా ఇస్తామన్నారు. జిల్లా స్థాయి లో ఉన్న ప్రాజెక్ట్ మానిటరింగ్ వ్యవస్థను పర్యవేక్షించేందుకు సిపిఓను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడం జరుగుతుందన్నారు. మండల, డివిజన్ స్థాయిలో కూడా పిఎంయులను ఏర్పాటు చేసి ఆపరేటర్లను నియమిస్తామన్నారు. నోడల్ అధికారులు రోజులో ఒకసారి తప్పకుండా పిఎంయుకు వచ్చి సదరు శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నాయా, బియాండ్ ఎస్ఎల్‌ఏ కేసులు ఏవైనా ఉన్నాయా, ఎవైనా కేస్ రీ ఓపెన్ అయ్యే అవకాశం ఉందా అనే అంశాలను చెక్ చేసుకోవాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్, అసంతృప్తి కేసుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మండల స్థాయిలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైనట్లయితే వాటిని పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ఉన్న ఈడీఎంని అడిగి తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా జగనన్నకి చెబుదాం అనే కార్యక్రమాన్ని సీఎంఓ ఆఫీస్ నుండి పర్యవేక్షణ జరుగుతుందని, అధికారులు ఎటువంటి ఆలసత్వం వహించకుండా వచ్చిన కేసులు వెంటనే చూసి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ డి.ప్రసాద్, సిపిఓ అప్పలకిండ వివిధ శాఖల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ ఉచిత క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర - పత్తికొండ : వేసవి ఉచిత వాలీబాల్ క్రీడా శిక్షణ శిబిరాన్ని జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో గురువారం ఎంపీపీ నారాయణదాసు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు కూడా ఎంతో తోడ్పాటు అవుతాయన్నారు. వాలీబాల్ కోచ్ ఇ స్పెంటి రామాంజనేయులు మాట్లాడుతూ ఈనెల ఒకటి నుండి 31 వ తారీఖు వరకు 8 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల బాల,బాలికలకు వాలీబాల్ క్రీడా నైపుణ్యం లు నేర్పించబడునని విద్యార్థులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బలరాముడు, ఎన్ సి సి కోఆర్డినేటర్ సాయి శశిధర్, ఫిజికల్ డైరెక్టర్లు చందు నాయక్, హుస్సేన్ షా, ధనుంజయ, సునీల్ కుమార్, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠాలు తొలగిస్తే చరిత్ర చెరిగి పోతుందా?

విశాలాంధ్ర - ఆదోని టౌన్ : కేంద్ర పాలక బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం అమలు పేరుతో విద్యా వ్యవస్థలో డార్విన్ సిద్ధాంతం, మొఘల్ చరిత్ర, గాంధీ, భగత్‌సింగ్ వంటి సమర యోధుల చరిత్ర అంశాలను తొలగిస్తూ కాషాయి కరణ చర్యలకు పాల్పడటాన్ని నిరసిస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి మందగళ్ళ సాయికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ఆర్థిక అసమానతలు ధరలు పెరుగుదల వల్ల సామాన్య ప్రజలు జీవించడానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో జరుగిన ఎన్నికల్లో ఈ దఫా బిజెపిని గద్దె దించడానికి ప్రజలు తీర్పునిచ్చారని అభిప్రాయం వ్యక్తం చేశారు. వర్తమాన జీవితానికి చరిత్ర అధ్యయనం అవసరం అని సుల్తాన్ లు ,మొగల్ ల చరిత్ర లేకుండా ఆంగ్లేయుల చరిత్ర వ్రాయడం కష్టం అని, డార్విన్ సిద్ధాంతం తొలగించి పురాణాలు, జ్యోతిష్యం వంటివి చెప్తూ చరిత్రను వక్రీకరించి బోధిస్తారా అని ప్రశ్నించారు.భారతదేశ వైవిధ్యం చాలా గొప్పదని సంస్కృతిని మాటల్లో చెప్పడం కుదరదన్నారు. పాఠ్యాంశాల్లో అహేతుక అంశాలు పెట్టడం పై విస్తృత చర్చ జరగాలి అని ఉపాధ్యాయ ,విద్యార్థి, మేధావి వర్గాలు పెద్దన్న పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకే దేశం, ఒకే ఓటు , ఒకే భాష పేరుతో ప్రజల పై అర్ ఎస్ ఎస్ భావజాలాన్ని ప్రదర్శిస్తూ ఉన్నారని , ఇండియాను మరో పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లాగా మత పాలన దేశంగా మార్చే ప్రయత్నాలు అడ్డుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు.చదువుల తల్లి సావిత్రి భాయి పూలే కాదు, సరస్వతి దేవి అంటూ హిందూ పురాణాల ప్రకారం మనిషి బ్రహ్మ శరీరం నుండి పుట్టాడని చదువుకోవాల్సి వస్తుందేమోనని అవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్. జిల్లా సహాయ కార్యదర్శి యస్. షాబీర్ భాష, పట్టణ ఉపాధ్యక్షుడు మల్లికార్జున, నాయకులు వీరేష్, లక్ష్మీనారాయణ, మంజునాథ్, అభిమిత్ర, శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే

విశాలాంధ్ర - కర్నూల్ : సంగీత ప్రయాణంలో 14వ సీజన్ ప్రారంభమైన సరిగమప ఛాంపియన్ షిప్ తుదిపోరుకు సిద్ధమైం ది. ఈ ఆదివారం, మే 14న ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్ షిప్ గ్రాండ్ ఫినాలేలో విజేతలెవరో తేలిపోనుంది. ఛాంపియన్స్ మధ్య జరుగుతున్న ఈ పోరులో టైటిల్ విన్నర్ ఎవరో తెలుసుకోవాలంటే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్ని తప్పక చూడండి, మీ జీతెలుగులో!. ఎనర్జిటిక్ యాంకర్ ప్రదీప్ పంచ్లు, ముచ్చటైన ముగ్గురు జడ్జిల కామెంట్స్తో ఈ ఫినాలే ఎపిసోడ్ వినోదం పంచనుంది. ఈ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్లో విజేత ఎవరో ప్రకటించేందుకు ప్రముఖ సంగీత దర్శకుడు మెలొడీ బ్రహ్మ మణిశర్మ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. అంతేకాదు ఈ సంగీత ప్రయాణ చివరి అంకంలో 'అన్నీ మంచి శకునములే', 'ఉగ్రం' చిత్ర బృందాలు కూడా పాల్గొని కంటెస్టెంట్స్ ని ఉత్సాహపరిచాయి.ఈ ఎపిసోడ్లో కామెడీ హీరో అల్లరి నరేష్ 'ఇంకీ పింకీ పాంకీ..' పాటపాడి నవ్వులు పూయించారు. హృదయాలను హత్తుకునే పాటలతో సాగే ఈ సంగ్రామంలో నెగ్గి విజేతగా నిలిచిన సరిగమప ఛాంపియన్ షిప్ టైటిల్ విన్నర్ ను మణిశర్మ ప్రకటిస్తారు.

బడి బయట ఉన్న పిల్లలను గుర్తించండి

విశాలాంధ్ర - కోసిగి : మండలంలో బడి బయట ఉంటూ, చదువుకోని 5 నుంచి 19 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలను గుర్తించాలని ఎంఐసి ప్లానింగ్ కో - ఆర్డినేటర్ మారుతీ అన్నారు. గురువారం స్థానిక ఐదవ సచివాలయంలో సచివాలయ సిబ్బందితో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బడి బయట ఉన్న 5నుండి 19సంవత్సరాల బడి ఈడు వయస్సు గల బాల బాలికల వివరాలను ఆయా గ్రామాల సచివాలయాల పరిధిలో వెల్ఫేర్ అసిస్టెంట్ లు, గ్రామ వాలంటీర్స్ ద్వారా సర్వే చేయించి వివరాలు సేకరించి ఈ నెల 13తేదిన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు యోహాన్, హుస్సేన్, అనంతరామ్ నరేంద్రలు పాల్గొన్నారు.

బెట్టింగ్ రాయులు అరెస్టు

విశాలాంధ్ర-దేవనకొండ : యువత పెడదొవపడతుంది. ఆట మత్తులో జీవితాలను నాశనం చేసు కుంటున్నారు. ఉన్నవాడు బెట్టింగ్ ఆడిస్తే లేని వాడికి జీవితం చెలగాటంగా మారుస్తుంది. బెట్టింగ్ ఆలాంటి జూదంపై దేవన కొండ పోలీసులకు కన్నెసి క్రికెట్ బెట్టింగ్ అడుతున్న ఆరు మంది యువకులను పట్టుకొని వారి వద్ద నుండి రూ.33వేల నగదును సీజ్ చేసి న్నట్లు ఎస్సై భూపాల ుడు తెలిపారు. దేవన కొండకి చెందిన రఫి, రసూల్,కె,నరేష్,యశ్వంత్,రాజేశ్, షబ్బీర్ అనే యువకులు క్రికెట్‌బెట్టింగ్‌పాల్పడుతుండటంతోవారిని కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై తెలిపారు.

లీజు విషయంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : మంత్రాలయం బస్టాండ్‌లో 1.84 ఎకరాల భూమి 15 ఏండ్లకు లీజు విషయం పై శుక్రవారం మంత్రాలయం బస్టాండులో టెండర్లు వేసేవారికి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజరు నాగ భూషణం తెలిపారు. ఉదయం 10.30నిముషాలకు మంత్రాలయం, 3.00గంటలకు ఆదోని బస్టాండులో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అందుకు టెండరు వేసేవారు హాజరు కావాలని తెలిపారు. అలాగే కొత్తగా ఎమ్మిగనూరు డిపో నుండి కర్నూలుకు ఆర్డినరి సర్వీసులు 6 బస్సులను ఏర్పాటు చేశామని ఉదయం 5గంటల నుండి రాత్రి 9గంటల వరకు తిరుగుతూ ఉంటా యని,వీటికి ఛార్జి రూ.75లు,అలాగే మంత్రాలయం నుండి ఆదోనికి ఆర్డినరి సర్వీసులు 3 ఏర్పాటు చేశామని ఛార్జి రూ.70లు నిర్ణయించామని, ప్రతి అర్ధగంటకు ఎమ్మిగనూరు నుండి కర్నూలుకు,ఆదోని నుండి మంత్రాలయంకు ప్రతి 40నిముషాలకు తిరుగుతాయని తెలియచేశారు.కావునప్రతి ప్రయాణికుడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

ఖరీఫ్ సీజన్ కంటే ముందుగానే నకిలీ విత్తనాలు

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లాలో నకిలీ విత్తనాలు నాణ్యతలేని విత్తనాల వ్యాపారం అప్పుడే ప్రారంభమైందని దీనిని వెంటనే అరికట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. జగన్నాథం ఒక ప్రకటనలో గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం జిల్లాలో రైతులు నకిలీ విత్తనాల వల్ల తీవ్రంగా నష్టపోయారు. నూజివీడు, కావేరి,జాదు విత్తనాలు గత సంవత్సరం కంపెనీల వారు నాణ్యతలేని విత్తనాలను సరఫరా చేశారని ఆరోపించారు.42 రకాల కంపెనీల విత్తనాలు నాణ్యత లేవని జిల్లాలో 4లక్షల 25వేల ఎకరాలలో పత్తి పంట సరిగా రాలేదని వీరికి నష్టపరిహారం ఇవ్వాలని జెడిఎ రాష్ట్ర ప్రభుత్వా నికి నివేదిక పంపారు. కానీ ప్రభుత్వం ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ఈ సంవత్సరం కూడా ఎమ్మిగనూరు, ఆదోని ప్రాంతాలలో అప్పుడే నకిలివిత్తనాలు, నాణ్యతలేని విత్తనాల వ్యాపారం మొదలైందన్నారు.ఈ విత్తనాలు సిరిగుప్ప, బళ్ళారి,గద్వాల, గుంటూరు,హైదరాబాదు ప్రాంతాల నుండి ఇక్కడకు వస్తున్నాయని, క్షేత్రస్థాయిలో దాడులు చేయడం లేదన్నారు. గత ఏడాది అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని నకిలీ విత్తనాలు అమ్మే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల న్నారు. విధి నిర్వహణలో విఫలమైన ఏడిఏ, ఏవో లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టే విషయంలో జేడీఏ విఫలమైనందున వారిని తక్షణమే బదిలీ చేయాలని,ఎంఈఓలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పేదలకు ప్రభుత్వ వైద్యం అంటే నమ్మకం కలిగేలా విధులు నిర్వహించండి

విశాలాంధ్ర - ఆదోని : విద్య ఆరోగ్య రంగాలలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టిందని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఆదోని ఏరియా హాస్పిటల్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని ఏరియా హాస్పిటల్ అభివృద్ధికి ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసి వైద్య పరికరాలు, శానిటేషన్, విద్యుత్, హాస్పిటల్ కు సంబంధిం చిన ప్రతి విషయాన్ని కమిటీ చర్చించి ప్రజలకు మెరుగైన సేవలందిస్తుందన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వా సుపత్రి అంటే నమ్మకం కలిగేలా వైద్యాధికారులు విధులు నిర్వహించాలన్నారు. హాస్పిటల్‌లో నిర్మాణం అవుతున్న పనులను నాడు - నేడు ఫోటోలు తీసి పనుల ను వేగవంతం చేయాలన్నారు. ఎక్కువగా బాత్రూం సమస్యలు శానిటేషన్ కంప్లైం ట్స్ ఎక్కువగా ఉన్నాయి పూర్తిస్థాయిలో ఆ సమస్యలను పరిష్కరిస్తా మన్నారు. గతంలో కంటే హాస్పిటల్ నందు అధునిక పరికరాలు ఆక్సిజన్ ప్లాంట్, అల్ట్రా సౌండ్, బ్లడ్ బ్యాంక్, వివిధ సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో మెడికల్ కాలేజ్ పూర్తయ్యేసరికి ఆదోని డివిజన్లోని మండలాలు, గ్రామాలకు వైద్య కేంద్రంగా మారుతుందన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ప్రతినెల హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ నిర్వహించిన నివేదికలను ఎంతవరకు పనులు జరిగాయి ఇంకా పెండింగ్లో ఎన్ని ఉన్నాయి అనే వాటిపై స్పష్టత కలిగి పెండింగ్లో ఉన్న పనులను పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్లో నిర్మా ణం అవుతున్న పనులను నెల చివర్లోపు పూర్తి చేయాల న్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతివారం హాస్పిటల్ తనిఖీలు చేసి చెక్ లిస్ట్ తయారు చేసి నివేదికలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామ న్నారు. డాక్టర్లు సమన్వయం పాటించి అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డా".మధుసూదన్, ఇంచా ర్జీ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ బాల మురళి హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, శోభ లత, ఏరియా హాస్పిటల్ డా.సూపర్డెంట్ లింగన్న, డా.నవీన్, డా.ఆది నాగేష్ డా. రవికుమార్ వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్

విశాలాంధ్ర - మంత్రాలయం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ కర్నూలు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ అదిశేష నాయుడు మంత్రాలయం ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంను అందజేశారు. ఈసందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం తరపున 31 దేవాలయాలకు నిధులు మంజూరు కాగా,ఆ తర్వాత చేపట్టాల్సిన పనులను అసిస్టెంట్ కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన ప్రాంతమైన మంత్రాలయం నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరారు.ఈకార్యక్రమంలో కోసిగి మండల ఇంచార్జ్ మురళీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - గోనెగండ్ల : నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టీడీపీ నాయకులు చెన్నల రాయుడు,దరగల మాబు, కౌలుట్లయ్య నాయుడు, ఎన్వి బాబు నాయుడు, అక్బర్,పెద్ద లక్ష్మన్న లు అన్నారు. ఈ సందర్భంగా వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న మెరప పంట నీటిలో కొట్టుకొని పోయాయి. ఆరపోసిన మెరప వర్షం కు తడిసి పోయింది.కావునా సంబంధింత అధికారులు స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనుస్, గువ్వల దొడ్డి కృష్ణ,మెర్రి కాజ, పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : కొలిచేవారికి కొంగు బంగారం గా విరజిల్లుతున్న శ్రీ మహాయోగి లక్ష్మమ్మ అవ్వ 91వ వెండి రథోత్సవ జాతర కార్యక్రమంలో భాగంగా అల్కురిమఠం మహర్షి కుటుంబం సమేతంగా దాతల సహకారంతో నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అల్కూరి మఠం మహర్షి విజయ్ కుమార్ స్వామి గురువారం ప్రకటన ద్వారా కోరారు. శ్రీ మహాయోగి లక్ష్మమ్మ దేవాలయ సమీపంలో సంతపేట ఏరియా మహర్షి పాఠశాల నందు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు అన్నదాన వితరణ కార్యక్రమం జరుగుతుందని యావత్తు భక్తాదులు లక్ష్మమ్మ అవ్వ ప్రసాదాన్ని స్వీకరించి కృపకు పాత్రులు కాగలరని ఆకాంక్షించారు. నమ్మకానికి నిలువెత్తు శ్రీ మహాయోగి లక్ష్మమ్మ వెండి రథోత్సవ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా కొనసాగుతుందని భక్తాదులో అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మమ్మ అవ్వ ఆశీర్వచనలు పొందాలని కోరారు.

నారా లోకేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 7న గుప్త గు కార్యక్రమంలో వక్ఫ్ భూముల గురించి ముస్లిం హక్కుల పరిరక్షణ అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ లపై చేసిన ఆరోపణలపై ఇచ్చిన ఫిర్యాదుపై న్యాయపరమైన సలహాలు తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మైనార్టీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ అన్నారు. అసత్య ఆరోపణల వల్ల ముస్లింలలో చిలుకలు తెచ్చి నారా లోకేష్ రాజకీయ లబ్ధి పొందాలని చూశారని, ఆయన వ్యాఖ్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని షేక్ నాగుల్ మీరా ఫిర్యాదు చేసినట్లు కమిషన్ చైర్మన్ తెలిపారు. ముస్లిం సమాజం అసత్య వదంతులను నమ్మి సోషల్ మీడి యాలో పోస్ట్ పెట్టొద్దని, నిజా నిజాలు తెలిసేంతవరకు ముస్లింలు సమ్యమనం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషన్ వీసీ డానియల్, సభ్యులు సయ్యద్ ఇదయతుల్లా, షేక్ సైఫుల్ల,జె జె సింఘ్‌లు పాల్గొన్నారు.

జల్సా అలవాట్లకు లోనైనా ముగ్గురు వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర - కృష్ణగిరి : జల్సా అలవాట్లుకు లోనైనా ముగ్గురు వ్యక్తులు దొంగతనానికి పాల్పడిన సంఘటన క్రిష్ణగిరి స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. క్రిష్ణగిరి ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి వివరాల మేరకు మండల పరిధిలోని కోయిలకొండ గ్రామానికి చెందిన కొత్త ముద్దురంగడు, కొత్త చెన్నయ్య,గుడిసెలనాగేష్ అనే వ్యక్తులు జల్సాల అలవాటుపడి తరచుగా దొంగతనాలు కొనసాగిస్తున్నారన్నారు. రాబడిన సమాచారం మేరకు అమకతాడు గ్రామ సమీపంలో ఉన్న రేకుల షెడ్‌లో 10పోటీలను దొంగిలించి నందికొట్కూరు సంతలో అమ్మకానికి వెళ్తుండగా ఎస్ఐ సిబ్బందితో వెళ్లి పట్టుకున్నామన్నారు. గ్రామల పొలిమేర శివార్లలో పొలాల్లో తిరుగుతూ దొంగతనాలు చేసే వారన్నారు. అలాగే తాపల కొత్తూరు గ్రామానికి చెందిన బోరు మోటర్, పంపుసెట్లు,1200 మీటర్ల కరెంటు వైరు, 8 స్ప్రింక్లర్స్ దొంగతనం చేసినట్లు ఆయన తెలిపారు. వీటి విలువ దాదాపు ఒక లక్ష 22వేలు అన్నారు. సమాచారం మేరకు ముగ్గురుని అరెస్ట్ చేసి వారి దగ్గర నుండి పది పోటీలను మోటార్, పంప్ సెట్,సర్వీస్ వైర్, స్పింకులర్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలపై కేసు నమోదుచేసి గురువారండోనోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు.

చైతన్య యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : కౌతాళం మండల కేంద్ర పరిధిలో ఈనెల 23 24న జరిగే రాయలసీమ వలస కార్మికుల చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఏఐఎఫ్టియు నాయకులు గురువారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అవతారం, ఆర్‌సిసి రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్ మాట్లాడుతూ రాయలసీమ అంటేనే కరువు వలసలకు నిలయంగా ఉందని ప్రతి గ్రామానికి సాగు, తాగునీరు అందించే ఉపాధి కల్పిస్తూ వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. గత30 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమాలలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల నాయకత్వాన సమాజ స్థాపన కోసం వర్గ పోరు బాటలో ఎంచుకున్నాయి ఐఎఫ్టియు రాయలసీమ అభివృద్ధి కోసం శ్రమలో ఉన్న వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు పనిచేస్తున్న కార్మికులు ఉపాధి లేక సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్న విషయాన్ని ప్రభుత్వం ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వలస కార్మికుల చైతన్య యాత్రలో విద్యార్థులు యువకులు ప్రజాసంఘాలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి సి రాష్ట్ర నాయకులు రవి వర్మ, శీను,అనిల్,బసవ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, ఎన్. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో మే 13న జిల్లా కోర్టు, మున్సిఫ్ కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆయా కోర్టు ప్రాంగణాలలో నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని, ఈ లోక్‌అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కరించేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించు కోవడం ద్వారా ఇరుపక్షాలు విజయం సాధించినట్లు అవుతుందన్నారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటరు వాహన ప్రమాద భీమా కేసులు, చెక్ బౌన్సు కేసులు, బ్యాంక్ కేసులు మరియు ప్రిలిటిగేషన్ కేసులు ఈ లోక్ అదాలత్ నందు పరిష్కరించబడును అని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు.

మసీదు నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర - మంత్రాలయం : మండలం తుంగభద్ర గ్రామంలో మసీదు పాతబడడంతో నూతన మసీదు నిర్మాణానికి మతపెద్దల సమక్షంలో ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,కోసిగి మండల ఇంచార్జ్ మురళీమోహన్ రెడ్డి లకుశాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర కు దళిత యువత కదలి రావాలి అని శ్రీశైలం నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి నాగరత్నం పిలు పు నిచ్చారు. పట్టణంలో శనివారం బుడ్డా రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో నారా లోకేష్ పాద యాత్ర కోనసాగుతుందని చెప్పారు. రాజ్యాంగ బద్ధంగా దళితుల అభ్యున్నతి కోసం ఖర్చు చేయాల్సిన ఎస్సీ నిధులను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పక్క దారి మళ్లించి దళితులకు తీరని అన్యాయం చేశారు. నాలుగేళ్ల కాలంలో ఒక్క పైసా ఖర్చు చేసిన దాఖలాలు లేవని అన్నారు దళితులపై దాడులు ,మహిళలపై అఘాయి త్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయి. తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నాయుడు దళిత యువతకు వేల కోట్లు రూపాయల వ్యయం చేసి ఆర్థికంగా బలోపేతం చేశారని తెలిపారు.ఎస్సీ నిధులపై లోకేష్ హామీ ఇచ్చే అవకాశం ఉందనీ,దళితుల సమస్యల పరిష్కారం నిమిత్తం నారా లోకేష్ మాట్లాడుతారని పేర్కొన్నారు. 2024 లో తెదేపా ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. నారా లోకేష్ పాద యాత్ర లో దళిత యువత పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.